క్లుప్తంగా

వెంపటిలో ఉచిత వైద్య శిబిరం



వైద్యశిబిరంలో పాల్గొన్న సిబ్బంది

తిరుమలగిరి : కామినేని ఆస్పత్రి సహకారంతో తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామంలో బుధవారం యువజన కాంగ్రెస్ నాయకుడు శివ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొమ్ము జోహార్, టీపీసీసీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ చారి, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు మాదర బోయిన రవి, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఇళ్లు త్వరితగతిన నిర్మించుకోవాలి



ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, లబ్ధిదారులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం కుంచమర్తి గ్రామంలో పలువురు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను నాయకులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు దల్వాయి శ్రీధర్, మాజీ సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, మాజీ ఉపసర్పంచ్ సయ్యద్, పంచాయతీ కార్యదర్శి జొన్నలగడ్డ సుధాకర్, జీపీఓ మారం సంతోష్‌రెడ్డి, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

యూరియా టోకెన్లు రైతువేదికల్లో పొందాలి

తిరుమలగిరి : నూతనకల్ మండలంలో రైతుల ప్రయోజనం కోసం యూరియా టోకెన్లు రైతు వేదికల్లో పంపిణీ చేయనున్నట్లు పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన అధికారుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 25న నూతనకల్ రైతు వేదికలో, 26న దిర్శనపల్లి, 27న తాళ్లసింగారం, అక్టోబర్ 1న మిర్యాల రైతు వేదికల్లో యూరియా టోకెన్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎస్‌ఐ నాగరాజు, వ్యవసాయ అధికారి మల్లారెడ్డి, ఏఈఓ జానయ్య, సాయిప్రసాద్, మౌనిక, భవ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఉపేంద్రకు ఆర్థికసాయం అందజేస్తున్న తోటి మిత్రులు

తిరుమలగిరి: తుంగతుర్తి మండల పరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన పూలెపాక ఉపేంద్ర భర్త అయిన పోలెపాక వెంకన్న, వారి కుమారుడు గగన్ ఇటీవల మృతి చెందారు. ఉపేంద్ర చిన్ననాటి స్నేహితులైన 1989–90 పదో తరగతి బ్యాచ్ కు పూర్వ విద్యార్థులు రూ.11,000 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గుణగాని రాములు, గునిగంటి శ్రీనివాస్, పెండింగ్ గణేష్ పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలోని కొమ్మాల గ్రామానికి చెందిన జక్కి చంద్రమ్మ ఇటీవల అకాల మరణం చెందారు. దీంతో బుధవారం జాజిరెడ్డి గూడెం ఉమ్మడి మండల పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి రూ.5వేల ఆర్థికసాయాన్ని మృతురాలి కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మందడి పూర్ణచంద్రారెడ్డి, కుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సోమిరెడ్డి, వెంకన్న, నర్సింహ, కరుణాకర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం మనందరి ధ్యేయం

తిరుమలగిరి : డ్రగ్స్ రహిత సమాజమే మనందరి ధ్యేయమని గోరెంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అన్నారు. గంజాయి, డ్రగ్స్ రహిత సమాజం కోసం తన వంతుగా రాష్ట్ర వ్యాప్త జన చైతన్య బైక్ యాత్రను బుధవారం మద్దిరాల మండల కేంద్రం నుంచి ప్రారంభించారు. తన ప్రాణ స్నేహితుడు మద్యం కారణంగా ప్రాణాలు కోల్పోయాడని, అతని మరణాన్ని తట్టుకోలేక తన వంతుగా మద్యం, గంజాయి, డ్రగ్స్ నివారణపై ప్రజలను చైతన్యవంతం చేయడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు.

అన్నపూర్ణా దేవిగా అమ్మవారు



నాగారం : మాచిరెడ్డిపల్లిలో దుర్గామాత వద్ద పూజలు చేస్తున్న ఎస్‌ఐ ఐలయ్య



తిరుమలగిరిలో పూజలు చేస్తున్న భక్తులు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు



అర్వపల్లి: అన్నదానం చేస్తున్న యూత్‌క్లబ్ సభ్యులు



తిరుమలగిరిలో అన్నపూర్ణాదేవిగా..

సూర్యాపేట : దేవీ శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో బుధవారం శ్రీ సంతోషిమాత అమ్మవారు అన్నపూర్ణా దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు భట్టారము వంశీకృష్ణశర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కుంకుమార్చనలు నిర్వహించారు. భవాని దీక్ష మాలధారులు దుర్గా పూజలు నిర్వహించి సామూహిక లలితా సహస్రనామ పారాయణంతోపాటు చండీ హోమం, రుద్ర హోమం చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టి సోమయ్య, గోపారపు రాజు, బోనగిరి విజయ్ కుమార్, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా క్రాస్ రోడ్డులో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహం వద్ద బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

దుర్గాదేవి మండపం వద్ద అన్నదానం

అర్వపల్లి: తిమ్మాపురంలో నేస్తమా యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద బుధవారం బొల్లం నాగరాజు–జ్యోతి దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి పెంపొందించడమే లక్ష్యం



శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

సూర్యాపేట: విద్యార్థుల్లో వృత్యంతర అనుభవ నైపుణ్యాభివృద్ధి పెంపొందించడమే లక్ష్యంగా కృషి చేయాలని ప్రిన్సిపాల్ కోడి లింగయ్య అన్నారు. బుధవారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని అనాజీపురం పీఎంశ్రీ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు బ్యూటీ అండ్ వెల్నెస్‌పై ఇంటర్న్‌షిప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 22న సూర్యాపేటలో జేఎస్ బ్యూటీపార్లర్, రిలయన్స్ ట్రెండ్స్ మార్ట్‌లో ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అనంతరం పాఠశాల వృత్తివిద్యా అధ్యాపకురాలు ప్రమోద మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రాక్టికల్స్‌లో శిక్షణ ద్వారా చిన్నప్పటి నుంచి మంచి ఉపాధి అవకాశాలను పొందేలా ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జేఎస్ బ్యూటీ పార్లర్ యాజమాని స్వాతి, ఒకేషనల్ కో ఆర్డినేటర్ ప్రేమ్ శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ గురుచరణ్, వృత్తి విద్యా అధ్యాపకురాలు ప్రమోద, రిటైర్డ్ అధ్యాపకులు సైదులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి



సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట: బీఆర్ఎస్ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆపార్టీ జిల్లా నాయకుడు రామగిరి నగేష్ కోరారు. బుధవారం చివ్వెంల మండల పరిధిలోని మోదిన్‌పురం గ్రామంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ప్రజలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో నాయకులు దరావతు శివరాం నాయక్, కన్న కృష్ణ, నంద్యాల జనార్దన్ రెడ్డి, ఉట్కూరి సైదులు, కాశయ్య, షేక్ సలీం, వెంకన్న, పరుశయ్య, ముకుంద, సైదా పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలు ఐక్యతకు దోహదం



క్రికెట్ పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న అతిథులు

నడిగూడెం : గ్రామీణ క్రీడలు ఐక్యతకు దోహదపడతాయని ఓర్సు కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్ ఓర్సు నాగరాజు తెలిపారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో దసరా పండుగను పురస్కరించుకొని మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక ఎస్‌ఐ గందమళ్ల అజయ్‌కుమార్, దాతలు న్యాయవాది బాదె శ్రీను, పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ యాతాకుల ప్రమోద్ కుమార్, టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాతాకుల భాస్కర్, మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పందిటి క్రాంతికుమార్, నడిగూడెం మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, నిర్వాహకులు పందిటి శ్యామ్, గంటిపంగు సుదీప్, డాక్టర్.పేరెల్లి కోటి, పాతకొట్ల ప్రకాష్, పల్లపు నాగేశ్వరరావు, దున్నా శ్రీనివాస్, పాతకొట్ల రాము, పాతకొట్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కార్మికులను విడుదల చేయాలి



మాట్లాడుతున్న పోకల వెంకటేశ్వర్లు

గరిడేపల్లి : డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ ఘటనలో అరెస్ట్ చేసిన ఉత్తరప్రదేశ్ కార్మికులను వెంటనే విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉత్తరప్రదేశ్, బిహార్ రాష్ట్రాల నుంచి వేలాది మంది కూలీలు వలస వచ్చి తక్కువ వేతనంతో మన రాష్ట్రంలోని పరిశ్రమల్లో పనిచేస్తున్నారని, అలాగే డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో కూడా ఉత్తరప్రదేశ్ కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ఘటన పోలీసులకు కార్మికులకు మధ్య జరిగినది కాదని, యాదృచ్ఛికంగా జరిగిందే తప్పా వేరే ఉద్దేశంతో జరిగింది కాదన్నారు. ప్రభుత్వం వారిపై పెట్టిన కేసులను వెనక్కి తీసుకొని కుటుంబాలకు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, నబి, సైదులు, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.



బోట్యాతండాలో బతుకమ్మలతో అంగన్‌వాడీ సిబ్బంది

ఘనంగా బతుకమ్మ వేడుకలు

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట) : మండల పరిధిలోని బోట్యాతండా అంగన్‌వాడీ కేంద్రంలో బతుకమ్మ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులతో కలిసి బతుకమ్మలు ఆడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మంజుల, రమణ, టీచర్లు మంగమ్మ, శోభ, యల్లమ్మ, భారతి పాల్గొన్నారు.

నేడు చెక్కుల పంపిణీ

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలంలోని 9 మంది లబ్ధిదారులకు గురువారం నాగారంలోని ఎమ్మార్సీ భవనంలో జరిగే కార్యక్రమంలో కల్యాణలక్ష్మి చెక్కులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్ తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరై చెక్కులు పొందాలని కోరారు.

నేరేడుచర్లలో విద్యుత్ బిల్లుల వసూళ్ల కేంద్రం ప్రారంభం

నేరేడుచర్ల : నేరేడుచర్లలో నూతనంగా నిర్మించిన విద్యుత్ బిల్లుల వసూళ్ల కేంద్రాన్ని బుధవారం సూర్యాపేట జిల్లా ట్రాన్స్‌కో ఎస్ఈ ఫ్రాంక్లిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు సౌకర్యార్థం దాత గజ్జల రవీందర్‌రెడ్డి తన సొంత నిధులతో విద్యుత్ బిల్లుల కేంద్రాన్ని నిర్మించడం అభినందనీయంఅని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం నిర్మాణ దాత గజ్జల రవీందర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ట్రాన్స్‌కో డీఈ వెంకటకృష్ణ, ఏడీఈ నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

తిరుమలరావుకు నివాళి



తిరుమలరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

తిరుమలగిరి : తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన బచ్చు తిరుమల రావు అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి బుధవారం ఆయన నివాసానికి చేరుకొని తిరుమల రావు మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగంధర్ రావు, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు, గాజుల యాదగిరి, గుండ గాని దుర్గయ్య, మాజీ జెడ్పీటీసీ తాటి విజయమ్మ, గోపగాని రమేష్, శ్రీనివాస్, తడకమల్ల రవికుమార్, వీరోజి, గుడిపాటి వీరయ్య, గునిగంటి యాదగిరి తదితరులున్నారు.

మామిడాల సోమయ్యకు నివాళి

తిరుమలగిరి : నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన మామిడాల హరిప్రసాద్ తండ్రి మామిడాల సోమయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతదేహానికి బుధవారం బీఆర్ఎస్ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంపెట అశోక్, వట్టి వెంకన్న, ఖమ్మంపాటి సైదులు, అనంతోజు వీరాచారి, మామిడాల వంశీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సోమయ్య మృతదేహానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. వారిలో గైగుళ్ల లింగయ్య, నాగయ్య, దేవరకొండ మల్లయ్య, లింగాల అంజయ్య, కూతాటి ఉప్పలయ్య ఉన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

మోత్కూరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమావేశాన్ని బుధవారం స్థానిక పెన్షనర్స్ భవనంలో నిర్వహించారు. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గార్లపాటి సోమిరెడ్డి, అధ్యక్షుడిగా బద్దం యాదిరెడ్డి, కార్యదర్శిగా ఆకవరం వల్లభాయ్, కోశాధికారిగా వారాల యాదగిరి, అసోసియేట్ అధ్యక్షులుగా జె.రాజబోస్, ఉపాధ్యక్షులుగా తొగిటి మనోహరాచారి, ఎస్.యాదగిరి లక్ష్మి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా బి.రాంరెడ్డి, పరకాల నర్సయ్య, బి.నర్సయ్య ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా, బి.వెంకటేశ్వర్లు ప్రచార కార్యదర్శిగా, జిల్లా ప్రతినిధులుగా ఎలగందుల సత్యనారాయణ, అండెం వెంకట్‌రెడ్డి, సూరోజు భాస్కరాచారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

లంబాడీలను తొలగించాలనడం రాజ్యాంగ విరుద్ధం

మఠంపల్లి : రాష్ట్రంలోని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనడం రాజ్యాంగ విరుద్ధమని అఖిల పక్ష గిరిజన నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గిరిజన సంఘం కార్యాలయంలో సీపీఎం, బీఆర్ఎస్, తెలంగాణ జన సమితి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, తదితర పార్టీల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మాళోతు బాలునాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులుగా ఉంటూ లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలన్న వారిపై కాంగ్రెస్ స్పష్టమైన వైఖరి వెల్లడించాలని డిమాండ్ చేశారు.

క్షయ రహిత సమాజానికి కృషి చేయాలి



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి లిఖిత్

నూతనకల్ : క్షయ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని నూతనకల్ మండల వైద్యాధికారి లిఖిత్ అన్నారు. బుధవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నామని తెలిపారు. శిబిరంలో 114 మందికి పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు. ఎల్.చరణ్, శిరీష, మనీషా, దీపిక, మహేష్, ప్రసాద్, మాధవరెడ్డి, శాంత పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



జెండాకు వందనం చేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి.వెంకటేశులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్‌లో చేరడం ద్వారా సమాజం పట్ల బాధ్యత, సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలు అలవరచుకోవచ్చని అన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు మధుసూదన్, సృజన, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగునాయక్, అధ్యాపకులు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు వైద్యసేవలు



అర్వపల్లి పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

అర్వపల్లి : ఆరోగ్య మహిళ– శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా బుధవారం అర్వపల్లి పీహెచ్‌సీలో మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో పాటు వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్‌నాయక్, మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ ప్రగతి, సీహెచ్‌ఓ ఎం.బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, నర్సింగ్ అధికారులు సునిత, కళమ్మ, ఎల్‌టీ చొక్కయ్య, ఫార్మసిస్టు అనూష, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



గర్భిణులకు స్వీట్లు తినిపిస్తున్న జిల్లా సంక్షేమ అధికారిణి దయానందరాణి



ఫణిగిరిలో పోషణమాసంపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

తిరుమలగిరి : ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని పల్లె దవాఖానా డాక్టర్ సరస్వతి అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ మాసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆర్‌బీఎస్‌కే డాక్టర్లు గౌతమ్, స్పందన, అంగన్‌వాడీ సూపర్ వైజర్ ప్రమీల, ఏఎన్ఎం కళ్యాణి, అంగన్‌వాడీ టీచర్లు వై.వసంత, కవిత, రజిత పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం

సూర్యాపేట : తల్లి పాలు శిశువుకు శ్రేష్ఠకరమైనవని జిల్లా సంక్షేమ అధికారిణి దయానందరాణి అన్నారు. పోషణ మాసం–2025లో భాగంగా బుధవారం సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డులో గల అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లి పాల అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పుట్టిన వెంటనే శిశువుకు తల్లి పాలను ఇవ్వడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం, పిల్లలకు అన్నప్రాసన, అక్షరభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓలు కిరణ్మయి, సుబ్బలక్ష్మి, మహిళా సాధికారత కో ఆర్డినేటర్ చైతన్య, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నెమ్మాది ఉపేందర్

మునగాల : తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మునగాల మండలంలోని తాడువాయి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ నెమ్మాది ఉపేందర్ ఎన్నికయ్యారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తి భవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొంపెల్లి భిక్షపతి, రాష్ట్ర అధ్యక్షుడు యానాం విజయ్‌కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడి రామకృష్ణ, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మంగళపల్లి అయోధ్య సమక్షంలో ఉపేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మునగాలలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలనకు నాణ్యమైన విద్య అందించేందుకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానన్నారు.

పండుగ ఎఫెక్ట్.. ప్రయాణికుల కిటకిట



అర్వపల్లిలో సూర్యాపేట వెళ్లే బస్సు వద్ద ప్రయాణికుల రద్దీ

అర్వపల్లి : దసరా, బతుకమ్మ పండుగల దృష్ట్యా ఆర్టీసీ బస్సులు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటికే మహాలక్ష్మి పథకం అమలవుతుండడంతో బస్సులు ప్రయాణికులతో నిండుగా వెళ్తున్నాయి. దీనికి తోడు పండుగల ఎఫెక్ట్‌తో ప్రయాణికుల రద్దీ మరింత పెరిగింది. సూర్యాపేట– జనగామ రూట్‌లలో బస్సులు ఇసుక వేస్తే రాలనంత జనంతో కిక్కిరిసి వెళ్తున్నాయి. కనీసం ప్రస్తుతం పండుగల సీజన్‌లోనైనా బస్సుల సంఖ్యను పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.



అర్వపల్లిలో జనగామ వైపు వెళ్లే బస్సు ఎక్కేందుకు ఎగబడుతున్న జనం

గెల్లి అప్పారావు, అరుణ సేవలు చిరస్మరణీయం

హుజూర్‌నగర్ : రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గెల్లి అప్పారావు, అరుణలు వ్యాపార, సేవా రంగాల్లో అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో గెల్లి అప్పారావు, అరుణల సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి గెల్లి రవి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, కాంగ్రెస్, వివిధ పార్టీల, వ్యాపార వర్గాల నాయకులు, పాల్గొన్నారు.